ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 98 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 18 జులై 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



'నవోదయ'
## దరఖాస్తులు ప్రారంభం

హైదరాబాద్, జులై 17(ప్రభాత ఉదయం): దేశంలోని నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి(2025-26)లో ప్రవేశానికి దరఖాస్తుల ప్రక్రియ మొదలైంది.సెప్టెంబర్ 16 వరకు ఇది కొనసాగనుంది.ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తుకు అర్హులు.ఫేజ్-1 ఎగ్జామ్ నవంబర్లో, ఫేజ్-2 ఎగ్జామ్ జనవరి-2025లో జరగనున్నాయి.ఫిబ్రవరి-2025లో ఫలితాలు విడుదల కానున్నాయి.మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు కావాలంటే
## నైపుణ్యమే ప్రధానం
### కర్నాటకలో రిజర్వేషన్ల రచ్చ





కర్నాటక, జులై 17 (ప్రభాత ఉదయం): కర్నాటకలో కొత్త రచ్చ రాజుకుంది. రిజర్వేషన్ల వ్యవహారం అగ్గి రాజేసింది. ప్రైవేట్ సంస్థల్లో కిందిస్థాయి ఉద్యోగాలను వందశాతం కన్నడిగులతోనే భర్తీ చేసేలా కర్నాటక ఒక బిల్లును రూపొందించింది. దీనికి నిన్న కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుని అసెంబ్లీలో ప్రవేశపెడతారు. అయితే ఈ బిల్లుపై పరిశ్రమవర్గాలు మండిపడుతున్నాయి. ఈ బిల్లు ప్రకారం ప్రైవేట్ సంస్థల్లోని గ్రూప్–సి, గ్రూప్–డి పోస్టులను కచ్చితంగా కన్నడిగులతోనే భర్తీ చేయాల్సి ఉంటుంది. ఏదైనా

..మిగతా 2లో

## గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్
### 12 మంది మావోయిస్టులు హతం.. మృతుల్లో అగ్రనేతలు

గడ్చిరోలి, జులై 17 (ప్రభాత ఉదయం): మహారాష్ట్రలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గడ్చిరోలి జిల్లాలో ఉదయం నుంచి సాయంత్రం వరకు భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకర కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 12 మంది మావోయిస్టులు హతం అయినట్లు తెలుస్తోంది. చనిపోయిన వారిలో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు అగ్రనేత లక్ష్మణ్ ఆత్రం కూడా ఇదే ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్లు సమాచారం. ఇక మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేసిన ప్రాంతంలో భారీగా అత్యాధునిక ఆయుధాలను భద్రతా బలగాలు, పోలీసులు స్వాధీనం చేసుకున్నాయి. ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని వండోలి గ్రామం సమీపంలో దాదాపు 12 నుంచి 15 మంది మావోయిస్టులు దాక్కొని ఉన్నారని పోలీసులకు పక్కా సమాచారం

..మిగతా 2లో



# నేడే రైతు రుణమాఫీ పండుగ



- రూ.లక్ష లోపు పంట రుణాలు మాఫీ
- సాయంత్రం నేరుగా రైతుల ఖాతాల్లోకి
- రైతు వేదికల వరకు బైక్ ర్యాలీలు
- నెలాఖరులో రూ.లక్షన్నర రుణమాఫీ
- ఆగస్టులో రూ.2 లక్షల రుణమాఫీ: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జులై 17 (ప్రభాత ఉదయం): అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతాంగానికి ఇచ్చిన రుణమాఫీ హామీని నెరవేర్చడానికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమాయత్తమైంది. తొలి విడతగా రూ. లక్ష లోపు పంట బకాయిలను గురువారం సాయంత్రం నాలుగు గంటల్లోగా మాఫీ చేయాలని, రూ. 7 వేల కోట్ల రుణమాఫీ నగదును నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి టిపిసిసి సమావేశంలో వెల్లడించారు. ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీపై పార్టీ నాయకులకు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకున్న రైతులకు నేటి సాయంత్రం నాలుగు గంటల్లోపు పూర్తి మొత్తం రుణమాఫీ జరుగుతుందని సీఎం వెల్లడించారు. మొదటి విడత రుణమాఫీపై ఇప్పటికే అధికార యంత్రాంగానికి ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. రైతు రుణమాఫీలో భాగంగా తొలి విడత రూ. 7 వేల కోట్ల బకాయిలు తీర్చడం జరుగుతుందని సీఎం రేవంత్ అన్నారు. రైతు రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తోన్న రూ. 7 వేల కోట్ల నగదు నేరుగా రైతుల

..మిగతా 2లో



## నేడు కేంద్ర కేబినెట్ సమావేశం
### బడ్జెట్ సెషన్‌పై చర్చించేందుకేనా..?

న్యూఢిల్లీ, జులై 17 (ప్రభాత ఉదయం): ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ సమావేశం కానుంది. నేడు ఉదయం 10.30 గంటలకు కేంద్ర క్యాబినెట్ సమావేశం కానున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అయితే బడ్జెట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు కేంద్ర క్యాబినెట్ సమావేశం కానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర బడ్జెట్ సమావేశాలు ఈ నెల 22న (సోమవారం) ప్రారంభం కానున్నాయి. ఈ నెల 23న (మంగళవారం) పార్లమెంటులో 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఆగస్టు 12న ఈ బడ్జెట్ సమావేశాలు ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో

..మిగతా 2లో



## డైలాగ్ వార్
### డైరెక్టర్ పూరీ జగన్నాథ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్, జులై 17 (ప్రభాత ఉదయం): టాలీవుడ్ దర్శకనిర్మాత పూరీ జగన్నాథ్ తెరకెక్కిస్తున్న డబుల్ ఇస్మార్ట్ మూవీ వివాదంలో చిక్కుకుంది. బ్లాక్ బస్టర్ హిట్ మూవీ 'ఇస్మార్ట్ శంకర్' సినిమాకు సీక్వెల్ గా, పూరీ జగన్నాథ్, హీరో రామ్ పోతినేని కాంబినేషన్‌లో వస్తున్న మూవీ డబుల్ ఇస్మార్ట్. ఈ మూవీలోని పాటలో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ వాడిన హుక్ లైన్ వాడి ఆయనను అవమానించారని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. మూవీ టీమ్‌పై బీఆర్ఎస్ నేతలు ఎల్బీ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ డైలాగ్ తొలగించకపోతే సినిమా విడుదలను అడ్డుకుంటామని హెచ్చరించారు.

**అసలేంటి వివాదం..**

డబుల్ ఇస్మార్ట్ సినిమాలోని 'మార్ ముంత చోడ్ చింత..' అనే పాటను మూవీ యూనిట్ విడుదల చేసింది. మరోవైపు మూవీ షూటింగ్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఆ సాంగ్ లో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ హుక్ లైన్ 'ఏం జేద్దామంటవ్ మరీ..' అని మాటల్ని వాడేశారు. ఈ పాట రాసిన కాసర్ల శ్యామ్ పై, ఆ పదం వాడిన డైరెక్టర్ పూరీ జగన్నాథ్‌పై, మ్యూజిక్ డైరెక్టర్ మణిశర్మపై

..మిగతా 2లో

## రుణమాఫీ కోసం నిద్రలేని రాత్రులు గడిపాం
### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్, జులై 17 (ప్రభాత ఉదయం): అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన రైతు రుణమాఫీ హామీని అమలు చేయడానికి ఎన్నో నిద్ర లేని రాత్రులు గడిపామని, రూపాయి రూపాయి పోగు చేసి మరీ రైతు రుణమాఫీని నిర్వహించనున్నట్లు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజాభవన్లో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన టిపిసిసి సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పలు కీలక అంశాలను పార్టీనేతలకు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రైతు కుటుంబాలకు రుణమాఫీ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి హామీనిచ్చారు. రేషన్ కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ అందిస్తామని, ఏ ఒక్క రైతునూ వదలిపెట్టబోమని, రుణమాఫీపై విమర్శలు చేసే అవకాశం ప్రతిపక్షాలకు ఇచ్చేది లేదని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కాంగ్రెస్ నాయకులంతా రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రతి పోలింగ్ బూతు, ప్రతి ఓటర్ దగ్గరకు తీసుకెళ్లాలని, కాంగ్రెస్ కార్యకర్తలు రుణమాఫీపై తల ఎత్తుకొని, ఎక్కడా తగ్గకుండా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. మిగులు బడ్జెట్ తో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని రూ. 25000 చొప్పున నాలుగు దపాలుగా పూర్తి చేశారని డిప్యూటీ సీఎం విమర్శించారు. ఏడు లక్షల కోట్ల అప్పులతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నెలల వ్యవధిలోనే రెండు లక్షల రుణమాఫీని

..మిగతా 2లో


## మరో చిన్నారి ప్రాణం తీసిన కుక్కలు
### టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు సీఎం ఆదేశాలు

హైదరాబాద్, జులై 17 (ప్రభాత ఉదయం): హైదరాబాద్‌లో కుక్కల దాడులు నిత్యకృత్యమైపోయాయి. రోజూ ఏదో ప్రాంతంలో కుక్కల దాడులు చూస్తూనే ఉన్నాం. తాజాగా మరో చిన్నారి ప్రాణం తీశాయి కుక్కలు. పాలకులు మారినా, కొత్త అధికారులు పగ్గాలు చెపడుతున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండటం లేదు. హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌లో ఇంటిబయట ఆడుకుంటున్న బాలుడిపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేశాయి. మంగళవారం రాత్రి విహాన్ అనే బాలుడు ఇంటి బయట ఆడుకున్న టైంలో కుక్కలు దాడి చేశాయి. విచక్షణ రహితంగా పట్టి పీకేశాయి. స్థానికులు స్పందించి

..మిగతా 2లో



## ఇన్‌స్టాలో విడాకులిచ్చిన దుబాయ్ యువరాణి షైకా మహ్రా
### పెళ్లైన ఏడాదికే విడిపోతున్నట్లు ప్రకటించిన యువరాణి
### రెండు నెలల క్రితమే బిడ్డకు జన్మనిచ్చిన షైకా మహ్రా





హైదరాబాద్, జులై 17 (ప్రభాత ఉదయం): దుబాయ్ రాజు, యూఏఈ ప్రధానమంత్రి షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తౌమ్ కుమార్తె షైకా మహ్రా సంచలన నిర్ణయాన్ని వెలువరించారు. తన భర్తకు విడాకులు ఇస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశారు. తన

..మిగతా 2లో

# నేడే రైతు రుణమాఫీ పండుగ

మొదటి పేజీ తరువాయి...

ఖాతాల్లోకి జమవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి టిపిసిసి సమావేశంలో వెల్లడించారు. ఈ నెలాఖరులోగా మరోసారి రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ ప్రకటించారు. రూ. లక్షన్నర లోపు బకాయిలను ఈ నెలాఖరులోగా మాఫీ చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆగస్టులో మరోవిడత రుణమాఫీని చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 2 లక్షల్లోపు పంట బకాయాలను ఆగస్టులో మాఫీ చేయడం జరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కనీసం రూ. 28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేక పోయిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు పండగలా నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గ్రామాలు, మండల కేంద్రాల్లో గ్రామ కూడలి నుంచి రైతు వేదికల వరకు బైక్ ర్యాలీలు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీనేతలకు సూచించారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గ కేంద్రాల్లో జరగనున్న రైతు రుణమాఫీ పండగ కార్యక్రమాల్లో పాల్గొనాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడకక్కడ పండగ వాతావరణంలో రుణమాఫీ సంబరాలు జరగాలని సీఎం రేవంత్ పార్టీ కేడర్‌కు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేసిన రుణమాఫీపై ఎంపీలు పార్లమెంటులో చర్చ జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రైతు రుణమాఫీపై జాతీయస్థాయిలో చర్చ జరగాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల సమయంలో రాష్ట్ర ప్రజల సంక్షేమానికై సుమారు రూ. 30 వేల కోట్లు ఖర్చు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి టిపిసిసి సమావేశంలో వెల్లడించారు. రుణమాఫీ అసాధ్యమని జాతీయస్థాయిలో ఆర్థిక నిపుణులు హెచ్చరించినా కాంగ్రెస్ పార్టీ వెనుకడుగు వేయలేదని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎందాకైనా పోరాడుతుందని ఆయన వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ప్రచారంలో భాగంగా 2022 మే 6న వరంగల్ జరిగిన బహిరంగ సభలో వరంగల్ డిక్లరేషన్ పేరిట రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని రాహుల్ గాంధీ మాట ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన రైతు రుణమాఫీ హామీని ఈ ఏడాది ఆగస్టు 15లోగా నెరవేరుస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచార సమయంలో మరోసారి చెప్పినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఆర్థికనిపుణులు సైతం రుణమాఫీ కష్టమని, ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించినా, రాహుల్ గాంధీ వెనుకంజ వేయలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇప్పటి వరకు దేశంలో ఏ రాష్ట్రం కూడా ఒకే విడతలో రూ.31వేల కోట్లతో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ వివరించారు.రాహుల్ గాంధీ ఇచ్చిన గ్యారెంటీని అమలు చేశామని పార్లమెంట్ లో ఎంపీలు ప్రస్తావించి జాతీయస్థాయిలో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి ఎంపీలను ఆదేశించారు.



గాంధీ కుటుంబం మాటంటే శిలా శాసనం

గాంధీ కుటుంబం మాటిస్తే అది శిలా శాసనమని సీఎం రేవంత్‌ఔడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తామని 2004.2009 ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటకు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ కట్టుబడ్డారని సీఎం రేవంత్‌ఔడ్డి గుర్తు చేశారు. రాష్ట్ర విభజన కాంగ్రెస్ పార్టీకి నష్టమని తెలిసినా కూడా సోనియా వెనుకాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సోనియాగాంధీ అత్యంత సాహసోపేతంగా రాష్ట్ర విభజన నిర్ణయం తీసుకున్నారని, అందువల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కల నెరవేరిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సోనియమ్మ మాదిరిగానే యువనేత రాహుల్ గాంధీ సైతం రైతు రుణమాఫీ హామీ ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం కలిగించడం మన బాధ్యతని సీఎం రేవంత్ అన్నారు.

దేశానికి ఆదర్శంగా తెలంగాణ వ్యవసాయ మోడల్

ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్ ను దేశం అనుసరించేలా మన ప్రభుత్వం వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి టిపిసిసి సమావేశంలో అభిప్రాయ పడ్డారు. రైతు రుణమాఫీ హామీ నెరవేర్చబోతున్న క్షణాలపై సీఎం తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు. తన జీవితంలో జూలై 18వ తేదీ ఎప్పటికీ గుర్తుండిపోయే రోజని సీఎం రేవంత్ అన్నారు.

ప్రతి రైతునూ రుణవిముక్తి చేస్తాం – ఆత్మగౌరవం నిలబెడతాం

చేరాష్ట్రంలోని ప్రతీ రైతును రుణ విముక్తి చేసి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీ పేరుతో మాజీ సీఎం కేసీఆర్ లాగా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడంలేదని సీఎం రేవంతరెడ్డి స్పష్టం చేశారు. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని ఆయన అన్నారు.. రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికే రూ.2లక్షల రుణమాఫీని .ఏకమొత్తంలో పూర్తి చేస్తున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని ప్రజలకు వివరించాలని, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం సూచించారు. రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని రాష్ట్ర ప్రజలకు సగర్వంగా చెప్పాలని పార్టీ కేడర్‌ను సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.



### ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు కావాలంటే

## నైపుణ్యమే ప్రధానం

మొదటి పేజీ తరువాయి...

పరిశ్రమ లేదా కంపెనీలో మేనేజ్‌మెంట్ కేటగిరిలో 50శాతం మందిని, నాన్‌మేనేజ్‌మెంట్ కేటగిరీలో 70శాతం మందిని.. కేవలం స్థానికులనే నియమించుకోవాల్సి ఉంటుంది. కర్నాటకలోని ఏ ప్రైవేట్ సంస్థకైనా ఈ రూల్‌ను తప్పనిసరి చేయబోతోంది ప్రభుత్వం. కర్నాటకలో ఉద్యోగాల కోసం రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పని లేదని నిపుణుడు మోహన్‌దాస్ పాయ్ చెబుతున్నారు. అసలు తమ రాష్ట్రంలో ఉద్యోగాల కొరత లేదనీ, అటువంటప్పుడు వందశాతం రిజర్వేషన్లు ఎందుకని ఆయన నిలదీస్తున్నారు. అసలు కర్నాటకలో ఏం జరుగుతోందని ఆయన నిలదీస్తున్నారు. కర్నాటక ప్రభుత్వ తీరును బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా కూడా తప్పుబట్టారు. ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు కావాలంటే నైపుణ్యమే ప్రధానమన్నారు. టెక్నాలజీలో మనం అగ్రగామిగా ఉన్నామనీ, ఇలాంటి చర్యల ద్వారా మన స్థాయిని తగ్గించుకోకూడదని కిరణ్ మజుందార్ షా ట్వీట్ చేశారు. అయితే, పరిశ్రమ వర్గాల నుంచి వస్తున్న వ్యతిరేకతను కర్నాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే కొట్టిపారేశారు. ఇందులో భయపడాల్సింది ఏమీ లేదని చెప్పారాయన. ఉద్యోగాలు కావాలంటే పెట్టుబడులు రావాలని ఆయన కౌంటర్ ఇచ్చారు. కన్నడ యువతలో నైపుణ్యానికి కొదువలేదనీ, అదేసమయంలో మనవాళ్లకు ఉద్యోగాలు రావడం కూడా ముఖ్యమేనని ప్రియాంక్ ఖర్గే చెప్పారు. మొత్తమ్మీద వందశాతం రిజర్వేషన్ల వ్యవహారం కాక రేపుతోంది. దీనిపై పరిశ్రమ వర్గాలు తీవ్రంగా రియాక్ట్ కావడం ఆసక్తిని రేపుతోంది.



## గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి...

అందింది. దీంతో భారీ బందోబస్తుతో డిప్యూటీ ఎస్పీ సారథ్యంలోని పోలీసులు ఉదయం 10 గంటల సమయంలో ఆపరేషన్ ప్రారంభించారు. ఈ క్రమంలోనే వారి మధ్య మధ్యాహ్నం మొదలైన భీకర కాల్పులు సాయంత్రం వరకు కొనసాగినట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. పోలీసులు, మావోయిస్టులకు మధ్య దాదాపు 6 గంటల పాటు కాల్పులు జరగ్గా.. ఇప్పటివరకు 12 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇక సంఘటనా స్థలంలో 7 ఏకే 47 తుపాకీలతో పాటు పలు హై టెక్నాలజీ కలిగిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో తిపాగడ్ దళం ఇంఛార్జ్ డీవీసీఎం లక్ష్మణ్ ఆత్రం అలియాస్ విశాల్ ఆత్రం ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. మిగతా మృతదేహాలను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గడ్చిరోలిలోని ఝరవండి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలో పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో.. మావోయిస్టులు సమావేశం ఉండగా.. ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నట్లు సమాచారం. ఎన్‌కౌంటర్ జరిగిన చోటు ఛత్తీస్‌గఢ్ కాంకేర్ ప్రాంతానికి అతి సమీపంలో ఉంది. ఈ ఎదురుకాల్పుల్లో ఎస్ఐతో సహా ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని ముందుగా కాంకేర్ తరలించి.. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా గడ్చిరోలికి తరలించి.. ప్రస్తుతం మెరుగైన చికిత్స కోసం నాగ్‌పూర్ తరలించారు.

## డైలాగ్ వార్

మొదటి పేజీ తరువాయి...

బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ ఐటం సాంగ్‌లో కేసీఆర్ డైలాగ్‌ను వాటం ఏంటని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని, చాలా అభ్యంతరకరమైన విషయం అంటూ ఎల్బీనగర్ పోలీసులకు బీఆర్ఎస్ నేతలు జి. సతీష్ కుమార్, ఎం రజితా రెడ్డి ఫిర్యాదు చేశారు. తెలంగాణ యాస, భాషలను కించపరచడం లాంటివి చేసినా, ఉద్యమనేత బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌ను కించ పరిచినా ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. డబుల్ ఇస్మార్ట్ మూవీ సాంగ్ నుంచి ఆ డైలాగ్‌ను తొలగించాలని, లేకపోతే మూవీ దర్శక, నిర్మాతలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### గతంలోనూ పూరీ మూవీతో వివాదం

తెలంగాణ ఉద్యమం సమయంలోనూ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'కెమెరామెన్ గంగతో రాంబాబు' అప్పట్లో వివాదంలో చిక్కుకుంది. పవన్ కళ్యాణ్ హీరోగా, తమన్నా హీరోయిన్ గా వచ్చిన ఆ సినిమాలో తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచేలా సీన్లు ఉన్నాయని పలువురు తెలంగాణవాదులు అప్పట్లో ఆందోళనకు దిగడం తెలిసిందే. ఆ మూవీలో విలన్ క్యారెక్టర్‌ను తెలంగాణ నాయకులను అన్వయించారంటూ మండిపడ్డారు. తెలంగాణలో పలుచోట్ల ఉద్యమకారులు ఆందోళన చేశారు. డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తీరు మారలేదని, డబుల్ ఇస్మార్ట్ మూవీలోని ఐటం సాంగ్‌లో తమ అధినేత కేసీఆర్ డైలాగ్ ను వాడి కించ పరిచే ప్రయత్నం జరిగిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. దీనిపై క్షమాపణ చెప్పి, డైలాగ్ తొలగించాలని లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. మరోవైపు వివాదాలతో ప్రచారం వచ్చిన సినిమాలకు మరింత హైప్ వస్తోంది. డబుల్ ఇస్మార్ట్ మూవీకి కేసీఆర్ డైలాగ్ కావాల్సినంత హైప్ తెచ్చిందని టాలీవుడ్ సర్కిల్ లో వినిపిస్తోంది. మూవీ యూనిట్ ఈ వివాదంపై ఎలా స్పందిస్తుందో అని ఆసక్తి నెలకొంది.

### ఇన్‌స్టాలో విడాకులిచ్చిన

## దుబాయ్ యువరాణి షైకా మహ్రా

మొదటి పేజీ తరువాయి...



భర్త షేక్ మనా బిన్ మొహమ్మద్ అల్ మక్తూమ్‌తో విడాకులు తీసుకుంటున్నట్లు దుబాయ్ యువరాణి షైకా మహ్రా మొహమ్మద్ రషీద్ అల్ మక్తూమ్ సంచలన ప్రకటన చేశారు. అయితే వారిద్దరికీ ఏడాది క్రితమే పెళ్లి కాగా.. రెండు నెలల క్రితం మొదటి సంతానం జన్మించింది. ఇక సోషల్ మీడియాలో ఒకరికొకరు అన్ ఫాలో చేసుకోవడం, కలిసి దిగిన ఫోటోలను తొలగించడంతో వారి విడాకుల వార్త తెగ వైరల్ అవుతోంది. దుబాయ్ యువరాణి షైకా మహ్రా మొహమ్మద్ రషీద్ అల్ మక్తూమ్.. ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు తెగ సంచలనంగా మారింది. తన భర్తకు విడాకులు ఇస్తున్నట్లు ప్రకటించారు. "ప్రియమైన భర్తకు.. మీరు వేరే వ్యక్తితో సంబంధం పెట్టుకున్నందున మీతో విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నా. 'ఐ డైవర్స్ యూ.. ఐ డైవర్స్ యూ అండ్ ఐ డైవర్స్ యూ'. టేక్ కేర్.. మీ మాజీ భార్య" అని షైకా మహ్రా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్టు పెట్టారు. ఇక ఈ ఘటన తర్వాత షైకా మహ్రా మొహమ్మద్ రషీద్ అల్ మక్తూమ్, షేక్ మనా బిన్ మొహమ్మద్ అల్ మక్తూమ్ ఒకరికొకరు సోషల్ మీడియాలో అన్ ఫాలో చేసుకున్నారు. అంతేకాకుండా ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలను కూడా డిలీట్ చేశారు. దీంతో ఈ వార్త వైరల్ అవుతోంది. సోషల్ మీడియాలో ఒకరినొకరు బ్లాక్ చేసుకున్నారని కొందరు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు.. షైకా మహ్రా అకౌంట్ హ్యాక్ అయ్యిందని ఇంకొంత మంది నెటిజన్లు పేర్కొంటున్నారు. అయితే తన భర్త చేసిన మోసాన్ని బయటపెట్టి.. ఆమె సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని మహ్రాపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. దుబాయ్ రాజు, యూఏఈ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తౌమ్ కుమార్తెనే ఈ షైకా మహ్రా. బ్రిటన్‌లో చదివిన షైకా మహ్రా.. ఇంటర్నేషనల్ ఎఫైర్స్‌లో డిగ్రీ అందుకున్నారు. మహిళా సాధికారతకు కృషి చేస్తున్న షైకా మహ్రా.. దుబాయ్‌కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త షేక్ మనా బిన్ మొహమ్మద్ అల్ మక్తూమ్‌ను గతేడాది పెళ్లి చేసుకున్నారు. 2023 మే 27 వ తేదీన వీరికి వివాహం జరిగింది. అయితే రెండు నెలల క్రితమే వారికి ఓ సంతానం కలిగింది. అయితే వారికి పెళ్లి జరిగి ఏడాది పూర్తయిన వేళ.. తన జీవితంలో అత్యంత విలువైన జ్ఞాపకమని పేర్కొంటూ భర్త, వారికి పుట్టిన బిడ్డతో కూడిన ఫొటోలను షైకా మహ్రా సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 'మనమిద్దరం మాత్రమే' అంటూ బిడ్డతో ఉన్న మరో ఫొటో పెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే తాజాగా విడాకుల గురించి యువరాణి షేక్ మెహ్రా ప్రకటించడం గమనార్హం.

## నేడు కేంద్ర కేబినెట్ సమావేశం

మొదటి పేజీ తరువాయి...

క్యాబినెట్ సమావేశంలో బడ్జెట్ సెషన్ నిర్వహణకు సంబంధించి చర్చ జరుగుతుందని మీడియా కథనాలు వెల్లడవుతున్నాయి. ఇదిలావుంటే ప్రధాని నరేంద్రమోదీ రేపు సాయంత్రం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి వెళ్తున్నారు. అక్కడ సాయంత్రం 6 గంటలకు పార్టీ శ్రేణులతో ప్రధాని సమావేశం కానున్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా పార్లమెంట్‌లో పార్టీ అనుసరించబోయే వ్యూహంపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఉప ఎన్నికలు.. మహరాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలపై కూడా ఈ సమావేశంలో పార్టీ శ్రేణులకు ప్రధాని దిశానిర్దేశం చేయనున్నారు.

## రుణమాఫీ కోసం నిద్రలేని రాత్రులు గడిపాం

మొదటి పేజీ తరువాయి...

అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క పార్టీ శ్రేణులకు సగర్వంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నా, అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఐదు హామీలు అమలు చేస్తున్నామని, అయితే, ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలకు క్షేత్రస్థాయిలో ప్రచారం జరగడం లేదని డిప్యూటీ సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.పార్లమెంటు ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి గారు ఆగస్టులోపు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటిస్తే అంతా ఆశ్చర్యపోయారని, ఓట్ల కోసమే రేవంత్‌రెడ్డి ఎన్నికల సవాల్ చేశారని అన్నారని ఆయన గుర్తు చేశారు. అయితే, అందరి అంచనాలు తలకిందులు చేస్తూ అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే సగర్వంగా రుణమాఫీ చేస్తున్నామని, అందుకోసం రూపాయి రూపాయి పోగుచేసి రుణమాఫీని అమలు చేయబోతున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు ప్రతి గ్రామానికీ వెళ్లి ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని వివరించి రైతులు, ప్రజల హృదయాలు గెలవాలని డిప్యూటీ సీఎం పార్టీ నేతలకు పిలుపునిచ్చారు.




## మరో చిన్నారి ప్రాణం తీసిన కుక్కలు

మొదటి పేజీ తరువాయి...

కుక్కలను తరిమేశారు. ఆ బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విహాన్ పరిస్థితి విషమించింది. వైద్యులు ఎంతగా ప్రయత్నించినా పిల్లాడిని బతికించలేకపోయారు. ఈ ఉదయాన్ని ఆ బాలుడు చికిత్స తీసుకుంటూ కన్నుమూశాడు. ఎంతో ప్రేమగా పెంచుకున్న విహాన్ మృతితో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకుపోయింది. విహాన్ లేడన్న తెలుసుకున్న ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. వారిని ఆపడం ఎవరి వల్లా కావడం లేదు. ఆ సీన్ చూసిన వారందరూ కంటతడి పెట్టుకున్నారు. వీది కుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. విహాన్ మృతి తనను ఎంతో కలచి వేసిందన్నారు రేవంత్. బవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇదే కాదు ఈ మధ్య కాలంలో ఇలాంటివి తరచూ జరుగుతున్నాయని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పారు. వీధి కుక్కలు గురించి సమాచారం ఇచ్చేందుకు కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వీటితోపాటు దాడులు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై బ్లూక్రాస్ వంటి సంస్థలు, పశువైద్య నిపుణులోత మాట్లాడాలని సూచించారు రేవంత్. ఇలాంటి టైంలో వేర్వేరు రాష్ట్రాలు ఎలాంటిజాగ్రత్తలు తీసుకుంటాన్నాయి అక్కడ ఎలాంటి విధానాలు అవలభిస్తున్నారో కూడా తెలుసుకొని వాటిలో మంచి విధానాలు అవలంభించాలన్నారు. కుక్క కాటుకు గురై ఆసుపత్రికి వచ్చే వాళ్లు నిరాశతో వెళ్లే పరిస్థితి ఉండకూడదని తేల్చి చెప్పారు రేవంత్. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో కుక్కకాటు చికిత్స మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

## ఆర్. నారాయణమూర్తికి అస్వస్థత



హైదరాబాద్, జులై 17 (ప్రభాత ఉదయం): సినీ రంగంలో పీపుల్ స్టార్ గా పేరొందిన దర్శక నటుడు, నిర్మాత ఆర్ నారాయణ మూర్తి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన్ను హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. డాక్టర్ బీరప్ప ఆధ్వర్యంలో ఆర్ నారాయణమూర్తికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయగా.. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్లు స్పష్టం చేశారు. బుధవారం (జూలై 17) ఉదయం ప్రసాద్ ల్యాబ్స్‌లో ఆర్ నారాయణమూర్తి ఓ ప్రెస్ మీట్ కు హాజరయ్యారు. ఆ ప్రెస్ మీట్‌లో నారాయణమూర్తి ఏమీ మాట్లాడలేకపోయారు. తనకు చాలా నీరసంగా ఉందని.. కళ్లు తిరుగుతున్నాయని నారాయణమూర్తి చెప్పారు. దీంతో ఆయన పక్కనే ఉన్నవారు నారాయణమూర్తిని వెంటనే నిమ్స్ ఆస్పత్రికి తీసుకొని వెళ్లారు. నారాయణమూర్తికి 2 నెలల క్రితమే గుండెకు బైపాస్ సర్జరీ జరిగింది. గుండె నాళాల్లో బ్లాకులు ఉండటంతో బైపాస్ సర్జరీ చేశారు. అప్పటి నుంచి గతంతో పోల్చితే కాస్త మెత్తగానే ఉంటున్నారు.

### నేను బాగానే ఉన్నా - ఆర్ నారాయణ మూర్తి

ఆర్ నారాయణ మూర్తి ఆరోగ్యం బాగాలేదని సోషల్ మీడియాలో విపరీతమైన చర్చ జరగడంతో స్వయంగా ఆయనే స్పందించారు. తన ఆరోగ్యం విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని తర్వాత ఆర్ నారాయణమూర్తి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పుడు తాను సురక్షితంగా ఉన్నానని చెప్పారు. పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో వైద్యులు తనకు చికిత్స అందిస్తున్నారని.. దేవుడి దయవల్ల తాను కోలుకుంటున్నట్టు చెప్పారు. పూర్తిగా కోలుకుని డిశ్చార్జి అయిన తర్వాత అన్ని వివరాలు చెప్తానని నారాయణ మూర్తి చెప్పారు.

# ఉపాధ్యాయులు గురుతర బాధ్యతతో పనిచేయాలి

## ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి



సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ జి చిన్నారెడ్డి



ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి ని సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

రాజేంద్రనగర్, జూలై17(ప్రభాత ఉదయం) ఉపాధ్యాయులు గురుతర బాధ్యతతో పనిచేసే విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ లో ఇటీవల బదిలీలు,పదోన్నతులు పొందిన రంగారెడ్డి జిల్లా ఉ పాధ్యాయులు కృతజ్ఞతా సమావేశానికి డాక్టర్ జి చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ ముందుకు వెళుతుందని క్రమశిక్షణ, నైపుణ్యంతో కూడిన విద్యను విద్యార్థులకు బోధిస్తూ మంచి ఫలితాలు రాణించే విధంగా ముందుకు సాగాలన్నారు. బదిలీలకు ప్రమోషన్లకు సహకరించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ని సత్కరించారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా పేరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...బదిలీలలో తమకు అహర్నిశలు తమ వెన్నంటి ఉండి తమకు సహకరించిన చిన్నారెడ్డి ని మనస్ఫూర్తిగా సత్కరించుకున్నారు. కార్యక్రమంలో పిసిసి సెక్రటరీ హరీష్ సాగర్, పి ఆర్ టి యు వివిధ మండలాల నాయకులు విజయసాగర్, శ్రీనివాస సాగర్, రాఘవేందర్, శ్రీధర్ రెడ్డి, వెంకట్రామారెడ్డి, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు , తదితరులు పాల్గొన్నారు.



జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపిన
మైలార్ దేవపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనుంజయ్

## రాష్ట్ర ముదిరాజ్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్‌ను సన్మానించిన డివిజన్ అధ్యక్షులు ధనుంజయ్

రాజేంద్రనగర్, జూలై 17(ప్రభాత ఉదయం) ముదిరాజ్ ఫెడరేషన్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన పిసిసి కార్యదర్శి బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను మైలార్ దేవుపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. బుధవారం మాసబ్ ట్యాంక్ లోని దామోదరం సంజీవయ్య భవన్ లో పదవి బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్వర్ ను కాంగ్రెస్ నాయకురాళ్ళు సబితా రెడ్డి, గీత, నాయకులు సతీష్, కిషోర్, నరసింహ యాదవ్, బొల్లా వెంకటేష్, సుధాకర్, ఓం ప్రకాష్, రవీందర్ రెడ్డి, ఓరాష్ట్రబుల్ రెడ్డి, మహేష్ ,జగన్, ముస్తఫా, నర్సింగ్ ,రాజిరెడ్డి, నిహాల్‌లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఏకాదశి పర్వదినం సందర్భంగా
లొద్ది మల్లయ్య స్వామివారిని దర్శించుకున్న బిజెపి నాయకులు

## నల్లమల్ల అడవిలో లొద్ది మల్లయ్య స్వామిని దర్శించుకున్న బిజెపి నాయకులు

రాజేంద్రనగర్, జూలై17(ప్రభాత ఉదయం) శ్రీశైలం వెళ్లే మార్గంలో నల్లమల అడవిలో లొద్ది మల్లయ్య స్వామిని రాజేంద్రనగర్ సర్కిల్ బిజెపి నాయకులు దర్శించుకున్నారు. బుధవారం ప్రతి ఏడాది ఏకాదశి పర్వదినం సందర్భంగా శివున దర్శనం ఉంటుందని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు డి.సత్యనారాయణ ముదిరాజ్ తెలిపారు. లొద్ది మల్లయ్య స్వామిని దర్శించుకోవాలంటే అడవిలో నడకయాత్ర లోయలోకి దిగాలి చాలా జాగ్రత్తగా నడవాలి అక్కడ స్వచ్ఛమైన వాతావరణం గుడి ముందు గుండం ఉంటుంది గుహలో రెండవ అమర్నాథ్ గా పిలిచే లొద్దిమలయ్య దేవాలయం ఉంది . లొద్ది మల్లయ్య స్వామిని దర్శించుకున్న వారిలో బిజెపి అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు షాబాద విజయ్ కుమార్, యువ మోర్చా నాయకులు కె కిరణ్ చారి, కాకుళం కృష్ణ, తదితరులు ఉన్నారు.



## తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన శేఖర్ యాదవ్. ప్రవీణ్ కుమార్

శంషాబాద్, జూలై 17( ప్రభాత ఉదయం ) రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ లలో రాజేంద్రనగర్ శాసనసభ నియోజకవర్గానికి చెందిన బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులయ్యారు. కాగా ఆయన బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను శంషాబాద్ మండల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనను కలిసి శు భాకాంక్షలు తెలిపిన వారిలో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ . జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు మొహమ్మద్ నసీరుద్దీన్. రాజేంద్రనగర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి ప్రవీణ్ కుమార్ ( మెట్టు ) మన్నే మధు కిరణ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న రమావత్ అంజయ్య నాయక్

# గిరిజన సమస్యలు పరిష్కరించాలి

## తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ డిమాండ్

బుద్వేల్, జూలై17(ప్రభాత ఉదయం): తెలంగాణ గిరిజన సమైక్య రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం రాజేంద్రనగర్ లోని దేవరాజ్ భవన్ లో ఎ.. రాజు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ మాట్లాడుతూ దేశంలో గిరిజన చట్టాలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుందని కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా గిరిజన తెగలు అత్యధికంగా నివసిస్తున్న అనేక రాష్ట్రాల్లో గిరిజనులపై దాడులు కొనసాగుతున్నాయని స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ గిరిజనులు నేటికీ అభివృద్ధికి దూరంగా ఉన్నారని ప్రభుత్వం గిరిజనుల పట్ల చిన్న చూపుతో చట్టాలను అమలు చేయడం లేదని గిరిజన చట్టాలను చిత్తశుద్ధితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు... భారత రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గిరిజనులు దళితులు వెనుకబడిన వర్గాలకు అందించిన రిజర్వేషన్స్ మరియు ఇతర హక్కులను కాలరాసే విధంగా రాజ్యాంగంపై కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేసిందని పార్లమెంట్ ఎన్నికల్లో గత ఎన్నికల కంటే సీట్లు తగ్గడంతో రాజ్యాంగంపై వెనక్కి తగ్గిందని విమర్శించారు... రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొద్ది రోజులైనందున వేచి చూస్తున్నామని గిరిజనుల సమస్యలు పరిష్కారం కాకపోతే గిరిజనుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు పోరాడుతామని అందుకు గిరిజన సమైక్య రంగారెడ్డి జిల్లాలో నిర్మాణాన్ని పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో తెలంగాణ గిరిజన సమాఖ్య తన నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు గిరిజనుల తరఫున పోరాటాలు కొనసాగించేందుకు శక్తి వంచన లేకుండా భారత కమ్యూనిస్టు పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు... రంగారెడ్డి జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నిర్వహిస్తున్న భూ పోరాటాలలో గిరిజనుల పాత్ర కృషి ఎంతో ఉందని గిరిజన అభివృద్ధికి భారత కమ్యూనిస్టు పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు...పాలకవర్గాలు గిరిజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు భవిష్యత్తులో చేపడతామని అన్నారు. ఏ ఐ టీ యు సీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ కార్మిక ఉద్యమంలో గిరిజనులు ఎనలేని పాత్ర నిర్వహించారని గిరిజన సమాఖ్య అభివృద్ధికి కార్మిక సంఘం తరఫున సంపూర్ణంగా రంగారెడ్డి జిల్లాలో అండగా ఉంటామని తెలిపారు. కౌన్సిలర్ హరి సింగ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజ రిజర్వేషన్ 100 శాతం అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నూతనంగా 21 మందితో తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా కౌన్సిల్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

**అధ్యక్షులుగా A రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా జర్పుల శివనాయక్(ప్రచండ),**

ఉపాధ్యక్షులుగా జి.శంకర్ నాయక్, సహాయ కార్యదర్శిగా బి. భిక్షునాయక్ ,కోశాధికారిగా చత్రు నాయక్ కార్యవర్గ%శీ% మరియు కౌన్సిల్ సభ్యులుగా మోతి రామ్ నాయక్, సుధాకర్, రాములు, శంకర్ నాయక్, లోక్య నాయక్, బాలు నాయక్, శక్రు నాయక్, లింగా నాయక్, రాజు నాయక్, రమేష్ నాయక్, కిషన్ నాయక్, సరిలాల్ నాయక్, రమేష్ నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన
జ్ఞానేశ్వర్ ను సన్మానిస్తున్న నాయకులు

## అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి


### స్పీకర్ ప్రసాద్ కుమార్

**ముదిరాజ్ కోఆపరేటివ్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్వర్ ను సన్మానించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

హైదరాబాద్, జూలై 17(ప్రభాత ఉదయం) అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ముందుకు వెళ్తున్నారని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం నగరంలోని మాసబ్ ట్యాంక్ లో గల దామోదర సంజీవయ్య సంక్షేమ భవనంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి పదవి స్వీకరణ చేసిన బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ని తెలంగాణ రాష్ట్ర శాసనసభ అధిపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని సన్మానించి అభినందించారు. జ్ఞానేశ్వర్ ముదిరాజును ఛాంబర్ లోకి సాధారణంగా తన కుర్చీలో కూర్చోపెట్టి సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి తనపై ఎంతో నమ్మకంతో చెప్పిన బాధ్యతను వమ్ము కాకుండా జ్ఞానేశ్వర్ ముదిరాజును సన్మానించిన వారిలో రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పలుగుచెరువు మహేష్, గడ్డం ప్రసాద్ అన్న యువసేన రాష్ట్ర అధ్యక్షులు గంగని అరుణ్ కుమార్, రగడంపల్లి శ్రవణ్ కుమార్ ,ప్రశాంత్ ,రాకేష్ తదితరులు ఉన్నారు.

## వేణుగోపాల స్వామి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### మాజీ సర్పంచ్ ఎం భీమ్ రెడ్డి



ఏకాదశి పర్వదినం సందర్భంగా వేణుగోపాలస్వామి దర్శించుకున్న మాజీ సర్పంచ్ మూలమల్ల భీంరెడ్డి

కొత్తకోట, జూలై 17(ప్రభాత ఉదయం) తొలి ఏకాదశి సందర్భంగా మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. బుధవారం గ్రామం మాజీ సర్పంచ్ మూలమల్ల భీమిరెడ్డి గ్రామంలో వెలసిన సంతాన వేణుగోపాల స్వామిని తొలి ఏకాదశి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి మాట్లాడుతూ... వేణుగోపాలస్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. పూజా కార్యక్రమంలోఆలయ పూజారులు విజయ్, సంపత్, అజయ్ లు ఆలయంలో ఏకాదశి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భీం రెడ్డి , సీనియర్ ఎం జయసింహా రెడ్డి, పరిమళ, అక్షర పాల్గొన్నారు.



గ్రామంలో పీర్లను ఊరేగిస్తున్న గ్రామస్తులు

## నెట్టెంపాడు గ్రామంలో భక్తి శ్రద్ధలతో మొహర్రం

### ఘనంగా పీర్ల నిమజ్జనం.. వేడుకల్లో పాల్గొన్న గ్రామ పెద్దలు యూవకులు

దరూర్,జూలై17(ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల్ జిల్లా దరూర్ మండలం నెట్టెంపాడు గ్రామవాసులు మొహర్రం పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. బుధవారం ముస్లింలు ప్రత్యేకంగా ఉపవాసదీక్షలు చేపట్టారు.గ్రామము లో ఉన్న మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సాయంత్రం పీర్లను పురువీధుల గుండా ఊరేగించి నిమజ్జనం చేశారు. పిల్లలు, పెద్దలు కోలాటాలు, ఆటపాటలతో దప్పుచప్పుళ్ల మధ్య పీర్ల ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, యూవకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను కలసి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి. చిత్రంలో మాజీ కౌన్సిలర్ కె ఎస్ దయానంద్



బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు పలుగుచెరువు మహేష్. చిత్రంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లను చూడవచ్చు

బుద్వేల్, జూలై17(ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ గా బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన బి . జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి, పలుగు చెరువు మహేష్ , మాజీ కౌన్సిలర్ కె. ఎస్. దయానంద్ లు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో

# చిత్తశుద్ధితో పనిచేస్తుంది: ఎమ్మెల్యే జిఎంఆర్

**నేడే లక్ష రూపాయలు మాఫీకి శ్రీకారం**

**రైతుల ఖాతాలోకి నగదు**

**రైతన్నలారా సంబరాలకు సిద్ధంకండి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

మహబూబ్ నగర్,జూలై17(ప్రభాత ఉదయం) ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయటానికి శ్రీకారం చుట్టిందని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. రుణమాఫీకి సంబంధించి రైతుల ఖాతలలోకి లక్ష రూపాయల రుణమాఫీ డబ్బులు ప్రభుత్వం జమ చేస్తుందని...రైతన్నలారా సంబరాలకు సిద్ధంకండని మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జీయంఆర్ మాట్లాడుతూ....వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతులకు వారి ఖాతాలలో 18 వతేదీ (గురువారం) సాయంత్రం రుణమాఫీకి సంబంధించి లక్ష రూపాయలు జమ చేయనున్నట్లు తెలిపారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ.2లక్షల పంట రుణమాఫీ చేస్తామని, కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన ప్రభుత్వం విధించిందని ఎమ్మెల్యే జిఎంఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద బురద జల్లడమే ధ్యేయంగా బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు చేస్తున్నారని, ముఖ్యంగా బిఆర్ఎస్ ఓట్లతో గెలిచిన బీజేపీ ఎంపీ డీకే అరుణ కి కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. బిజెపికి కార్పొరేట్లకు పైన ఉన్న శ్రద్ధ రైతులపై లేదని గత పది ఏళ్లలో బీజేపీ పాలనలో కార్పోరేట్లకు లక్షల కోట్లు రుణమాఫీ చేసిందని కానీ ఒక్క రూపాయి కూడా రైతులకు రుణమాఫీ చేయలేదని, రైతు చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో ధర్నా చేసిన రైతులను కాల్చి చంపిన బీజేపీ పార్టీ నాయకులకు రైతుల గురించి మాట్లాడే హక్కు లేదని దుయ్యబట్టారు.

ఉచిత బస్సు తప్ప కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కాంగ్రెస్ నెరవేర్చడం లేదని కొందరు దద్దమ్మలు మాట్లాడుతున్నారని, వారు ప్రజల్లోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందా... లేదా తెలుసుకోవాలని హితువు పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే సీలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ నెరవేర్చమని రేపటినుండి రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. 47 లక్షల మంది రైతులకు, రూ. 31 వేల కోట్లతో ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ జరుగుతుందని ఇది చరిత్ర అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు నాగిరెడ్డి , జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెనహర్ , జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్ , మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ , మహబూబ్ నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జె. చంద్రశేఖర్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు ఫహీం , కిషన్ తదితరులు పాల్గొన్నారు.


పీర్లను ఊరేగిస్తున్న అమడాపూర్ గ్రామస్తులు

## గ్రామాలలో భక్తిశ్రద్ధలతో

# మొహ్రాం సంబరాలు

**కులమతాలకు అతీతంగా ఉత్సవాలు**

మొయినాబాద్ జులై 17(ప్రభాత ఉదయం) మొహ్రాం పండుగను పురస్కరించుకోని మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో హింధు, ముస్లీంలు కులమతాలకు అతీతంగా ఘనంగా జరుపుకున్నారు. బుధవారం మొహ్రాం పండుగను పురస్కరించుకోని మండల పరిధిలోని అమ్డాపూర్, హిమాయత్ సాగర్, చిన్న మంగళవారం, టోల్ కట్ట, ముర్తుజాగూడ, బాకారం, ఎన్కెపల్లి, అజీజ్నగర్, నక్కలపల్లి, ఆయా గ్రామాల్లో ముస్లింలు ఏర్పాటు చేసిన వీర్లతో డప్పుల మొతలు హింధు, ముస్లీంలు కలిసి గ్రామాలలోని వీధుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఊరేగించారు. హింధు ముస్లీంలు కలిసి పీర్ల పండుగను జరుపుకోవడం గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా రావడంతో కులమతాలకు అతీతంగా ఆనందోత్సవం మధ్య పీర్ల పండుగ జరుపుకున్నారు.

## రైతు సంక్షేమ ప్రభుత్వం...

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**కాంగ్రెస్ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి**



కొత్త కోట,జూలై17(ప్రభాత ఉదయం) సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ముందు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన ఆమె లో భాగంగా గురువారం తొలివిడతగా లక్ష రుణమాఫీ ప్రభుత్వం చేయటానికి శ్రీకారం చుట్టిందన్నారు. శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ... పంట రుణాల మాఫీ పై రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన తేదీ కన్నా ముందే రైతులకు ఒక లక్ష రుణాల సొమ్మును సాయంత్రం కల్లా రైతుల ఖాతాలో చేస్తుందన్నారు. భూమి పట్టాదారు పాసుపుస్తకం పై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల మాఫీ వర్తిస్తుందన్నారు. రైతు రుణమాఫీ కి కటాఫ్ తేదీ 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9 మధ్యకాలంలో పంట రుణాలు తీసుకున్న రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2. లక్షలు మాఫీతో రైతు కుటుంబాలకు రుణమాఫీ వర్తిస్తుందన్నారు. కొత్తకోట మండలంలో ఆమడ బాకుల రైతు వేదిక వద్ద సాయంత్రం మూడు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని రుణమాఫీ లబ్ధి పొందే రైతులందరూ ఆమడబాకుల రైతు వేదిక వద్దకు రావాలని లబ్ధిదారులతో సంబరాలు ఉంటాయని శ్రీనివాసరెడ్డి తెలిపారు.



## జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన గణేష్ నాయక్

శంషాబాద్,జూలై 17( ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో–ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజును శంషాబాద్ మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్ బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణలో బీసీలలోని అతిపెద్ద కులమైన ముదిరాజులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేయడం పట్ల గణేష్ నాయక్ సంతోషం వ్యక్తం చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అన్ని రంగాల వారికి అన్ని వర్గాల వారికి. అన్ని కులాల వారికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు వివరించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్వర్ ను గణేష్ నాయక్ కలిసి పుష్ప గుచ్చం. శాలువాతో సన్మానించారు. జ్ఞానేశ్వర్ నువ్వు అభినందించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్. శంషాబాద్ మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు రవీందర్ నాయక్. పెద్దతూప్ర తండా మాజీ ఉపసర్పంచ్ సాత్విక్ నాయక్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజియాదవ్ మహ్మద్ గౌస్. సురేష్ గౌడ్. కెదావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్ కురగాయల మార్కెట్ అధ్యక్షుడిగా

# జితేందర్ ఏకగ్రీవ ఎన్నిక



శంషాబాద్, జూలై 17(ప్రభాతఉదయం)శంషాబాద్ కూరగాయల మార్కెట్ అధ్యక్షుడిగా టీ జితేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ సభ్యులు తీర్మానం చేశారు. శంషాబాద్ కూరగాయల మార్కెట్ నూతన అధ్యక్షుడు టి.జితేంధర్. ఉపాధ్యక్షులు టి.రాజేంధర్. ప్రధానకార్యదర్శి గ కె.నరేష్ కార్యదర్శి గ జి.శ్రీనివాస్ కోశాధికారి గ ఎ.లింగం ఏకగ్రీవముగ ఎన్నికయ్యారు. కమిటీ సలహాదారులుగా యాధగిరి , వెంకటేష్, రమేష్, మోహన్ రెడ్డి, రాజేంధర్, వెంకటరెడ్డి,కిట్టు, రాజు, కె.ఎల్.ఆర్. ఎన్నికైనట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

# రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



జూరాల ప్రాజెక్టు కుడి కాలువ కు నీటిని వదులుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



డ్యామ్ లో పూజలు చేస్తూ పుష్పాలు జరుగుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



కుడి కాలువలో నీరు పారుతున్న దృశ్యం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 17(ప్రభాత ఉదయం)తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఒకే సారి రూ.2లక్షల రుణ మాఫీ చేయబోతుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం ధరూర్ మండలంలోని జూరాల ప్రాజెక్ట్ గద్వాల, అలంపూర్ రైతాంగానికి సాగు నీటి అవసరాల కోసం కుడి కాలువ ద్వారా నీటిని వదిలారు. ముందుగా రైతులు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి గేట్లను తెరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి రోజు 750 కూసెక్కుల నీటిని కుడి కాలువ ద్వారా 30,000 ఎకరాల కు సాగు నీరు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు వరినాట్లకు సిద్ధమవ్వగా ఆల్మట్టి డాం ద్వారా వరద నీరు రావడం తో రైతులు సాగుకు సిద్ధమయ్యారని అన్నారు. రైతు ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అద్వర్యం లో రైతులకు ఏక కాలం లో రెండు లక్షల రుణ మాఫీ చేయడం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం కృష్ణా రెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, ప్రతాప్ గౌడ్, వెంకట్రామి రెడ్డి, జంబు రామన్ గౌడ్ పాల్గొన్నారు.



పీర్లను దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత

## కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో

# మొహరం వేడుకలు

కొత్తకోట, జూలై 17(ప్రభాత ఉదయం)కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో మొహరం వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం గ్రామంలో మొహరం సందర్భంగా దేవరకద్ర ముద్దుబిడ్డ, ప్రజా నాయకుడు, శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత మొహరం వేడుకల్లో పాల్గొని దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో మండల ముఖ్య నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,గ్రామ ప్రజలు పాల్గొని మసీదుల దగ్గర కొబ్బరికాయలు మాలిజలు సమర్పించి వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఉమ్మడి జిల్లాలో పేరుగాంచిన రామకృష్ణాపురం మొహరం పండుగ ప్రత్యేకతను సంతరించుకుంది

# నేడు వార్డు కమిటీ మాజీ సభ్యురాలు అప్పారెడ్డి గూడెం మాధవి పుట్టినరోజు

బుద్వేల్, జూలై17(ప్రభాత ఉదయం) : బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ వాస్తవ్యులు, రాజేంద్రనగర్ డివిజన్ వార్డు కమిటీ మాజీ సభ్యురాలు అప్పారెడ్డి గూడెం మాధవి జన్మదిన వేడుకలు గురువారం జరుపుకొనున్నారు. సీనియర్ రిపోర్టర్ అప్పారెడ్డి గూడెం భీమయ్య సతీమణి అయిన మాధవి 2009 నుంచి 2014 వరకు ఐదు సంవత్సరాల పాటు వార్డు కమిటీ సభ్యురాలు గా పనిచేశారు. 2015 లో రాజేంద్రనగర్ డివిజన్ నుంచి తెలుగుదేశం పార్టీ తరపున కార్పొరేటర్ గా పోటీ చేసి ఓడిపోయారు.


మాధవి


భర్త భీమయ్యతో మాధవి


భర్తతో మాధవి


అప్పారెడ్డి గూడెం మాధవి

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.